# రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం

- రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదు
- ప్రభుత్వ భూములు అమ్మాలని చూస్తున్న సర్కార్
- తెలంగాణ ప్రజల నెత్తిన అప్పుల కుంపటి
- కాంగ్రెస్ దౌర్జన్య పాలన ఎండగడతాం
- వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణుల తీరు భేష్
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి
- నూతన పార్టీ కార్యాలయంతో కొత్త ఉత్సాహం
- పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల బుక్

5




తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జనవరి 12, 2026 | సంపుటి-2 సంచిక-23 పేజీలు-11
The Largest Readers Local Digital Daily







## మోనార్క్ ఎంపీడీవోపై
# చర్యలేవి?

### కలెక్టర్ మౌనం వెనుక అర్థం ఏమిటో ?

- లంచాల ముసుగులో కార్యదర్శులపై వేధింపులు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని కలెక్టర్
- బదిలీ చేయకుంటే తాము పని చేయలేమంటూ ఫిర్యాదు

3



అవినీతికి పాల్పడుతున్న అధికారిపై ఉన్నతాధికారులకు కిందిస్థాయి సిబ్బంది ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక ఎవరి ప్రమేయం ఉందనే సందేహాలు కలుగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల అభివృద్ధి అధికారి హరినందన్‌రావు అవినీతి, వేధింపులపై సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌కు మండలంలోని కార్యదర్శులు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎవరైనా ప్రభుత్వ అధికారి అవినీతికి పాల్పడుతున్నట్లు సామాన్యుల నుండి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించే జిల్లా కలెక్టర్ అదే శాఖలో పనిచేస్తున్నకార్యదర్శులు నేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలకు వెనుకంజ వేయడం గమనార్హం. అయితే ఎంపీడీవో హరినందన్‌రావుపై చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్నది ఎవరనేది ఇప్పుడు అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. ప్రభుత్వ ఉద్యోగుల ఫిర్యాదులకే స్పందించని అధికారులు సామాన్యుల ఫిర్యాదులకు ఏపాటి న్యాయం చేస్తారో అర్థం చేసుకోవచ్చు. ఎంపీడీవో ఆగడాలను తట్టుకోలేక మండలంలోని కార్యదర్శులంతా ఏకమై ఎంపీడీవోను బదిలీ చేస్తారా లేక మమ్మల్ని బదిలీ చేస్తారా అని భీష్మించినా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం విశేషం.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



# క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి
- కబడ్డీలో హోరాహోరీ పోరు
- నువ్వా నేనా అంటూ పోటీలు
- క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన సిజిఆర్ ట్రస్ట్
- క్రీడాకారులకు భోజన వసతి

4




## నిష్పక్షపాత అధికారిపై
# బదిలీ వేటు!

### హత్నూర డిప్యూటీ తహసీల్దార్ బదిలీపై సర్వత్ర చర్చ

- రెవెన్యూ శాఖలో అవినీతికే అందలమా ?
- ఉన్నతాధికారుల చర్యలపై వెల్లువెత్తుతున్న విమర్శలు

2

ఉన్నతాధికారుల చర్యలు ముక్కున వేలేసుకునేలా చేస్తున్నాయి.. అవినీతికి తావులేకుండా, సమర్థవంతంగా విధులు నిర్వహించే అధికారులను ప్రోత్సహిస్తూ తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలపాలి. కానీ సంగారెడ్డి జిల్లా రెవెన్యూ శాఖ అధికారులకు ఇవేవీ పట్టడం లేదు. ఇందుకు ఉదాహరణే హత్నూర మండల డిప్యూటీ తహసీల్దార్ దావుద్ అహ్మద్‌ను ఇతర మండలానికి ఆకస్మికంగా బదిలీ చేయడమే. ఎందుకు బదిలీ చేశారో.. ఏ కారణం చేత బదిలీ చేశారో అధికారులు సైతం చెప్పడం లేదు. హత్నూర డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న దావుద్ అహ్మద్ ను పటాన్ చెరు మండలానికి బదిలీ చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దావుద్ ను ఆకస్మికంగా బదిలీ చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

హత్నూర, (సిరిన్యూస్)




# నిష్పక్షపాత అధికారిపై బదిలీ వేటు!

## హత్నూర డిప్యూటీ తహసీల్దార్ బదిలీపై సర్వత్ర చర్చ

- రెవెన్యూ శాఖలో అవినీతికే అందలమా ?
- ఉన్నతాధికారుల చర్యలపై వెల్లువెత్తుతున్న విమర్శలు

**హత్నూర, జనవరి 11(సిరిన్యూస్):** ఉన్నతాధికారుల చర్యలు ముక్కున వేలేసుకునేలా చేస్తున్నాయి.. అవినీతికి తావులేకుండా, సమర్ధవంతంగా విధులు నిర్వహించే అధికారులను ప్రోత్సహిస్తూ తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలపాలి. కానీ సంగారెడ్డి జిల్లా రెవెన్యూ శాఖ అధికారులకు ఇవేవీ పట్టడం లేదు. ఇందుకు ఉదాహరణే హత్నూర మండల డిప్యూటీ తహసీల్దార్ దావుద్ అహ్మద్‌ను ఇతర మండలానికి ఆకస్మికంగా బదిలీ చేయడమే. ఎందుకు బదిలీ చేశారో..ఏ కారణం చేత బదిలీ చేశారో అధికారులు సైతం చెప్పడం లేదు. హత్నూర డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న దావుద్ అహ్మద్ ను పటాన్ చెరు మండలానికి బదిలీ చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దావుద్ ను ఆకస్మికంగా బదిలీ చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. 38 గ్రామ పంచాయతీలు, 7 ఆమ్లెట్ గ్రామాలు మొత్తం 45 గ్రామాలతో హత్నూర మండలం జిల్లాలోని పెద్ద మండలాల జాబితాలో ఉంది. అయితే డిప్యూటీ తహశీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి దావుద్ అహ్మద్ సమయపాలన పాటించడంతో పాటు అంకితభావంతో విధులు నిర్వర్తించేవాడనే పేరుంది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్ళే ప్రజలు, ప్రజా ప్రతినిధుల పట్ల సముచితంగా నడుచుకునే వారని, వాయిదాలు వేయకుండా సమస్యల సత్వర పరిష్కారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని ప్రజలు చెబుతున్నారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు, అభియోగాలకు తావివ్వకుండా నిజాయితిగా పని చేసే అధికారి దావుద్ ను బదిలీ చేయడం ఏమిటనే ప్రశ్న చర్చనీయాంశంగా మారింది.

### మంచి చేస్తే బదిలీలా..?

హత్నూర డిప్యూటీ తహసీల్దార్ దావుద్ అహ్మద్ ఆగస్టు 2024 లో హత్నూర తహసీల్దార్ కార్యాలయంలో నియామకమయ్యారు. సుమారు 18 నెలల పాటు సమర్ధవంతంగా విధులను నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి ప్రారంభ కార్యక్రమం కూడా సక్సెస్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. భూ భారతి దరఖ ాస్తులను తొందరగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. అంతే గాకుండా రెవెన్యూ సదస్సులు కూడా సక్సెస్ చేశారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో సమన్వయంతో అందరినీ పనిచేయించారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా ఎక్కడ ఇబ్బంది కాకుండా విజయవంతంగా పూర్తి చేయించడంలో కృషి చేశారని కిందిస్థాయి సిబ్బంది కొనియాడుతున్నారు. అంతేగాకుండా ఫైల్ డ్రాఫ్టింగ్‌లో అపార అనుభవం ఉన్న దావుద్ అహ్మద్ ఎప్పటికప్పుడు పనులు పెండింగ్‌లో ఉంచకుండా పూర్తి చేసేవారని చెబుతున్నారు. ప్రజలతో సత్సంబంధాలు నిర్వహిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న దావుద్ అహ్మద్‌ను ఏ కారణం లేకుండా పటాన్‌చెరు సివిల్ సప్లయ్ శాఖ ఎంఎల్ఎస్ పాయింట్‌కు బదిలీపై పంపించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చురుకుగా, అందరితో సమన్వయం చేసుకుంటూ విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేసే అధికారులను అకారణంగా బదిలీ వేటు వేస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకు అందలమెక్కించే ఉన్నతాధికారుల చర్యలు పలు విమర్శలకు తావిస్తోంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ పునరాలోచించాలని హత్నూర మండల ప్రజలు కోరుతున్నారు.

# నేడు మెదక్ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ మహాధర్నా

- హాజరు కానున్న బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- యాసంగి పంటలకు సింగూరు ప్రాజెక్టు నుంచి నీళ్లు విడుదల చేయాలి

**మెదక్, సిరి న్యూస్:** మెదక్ జిల్లా సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆయకట్టు రైతులకు యాసంగి సాగుకు నీరు విడుదల చేయాలంటూ బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం 11 గంటల నుంచి సాయంత్రం వరకు మెదక్ కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేపట్టనున్నట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బీఆర్ ఎస్ మెదక్ పట్టణ కన్వీనర్ ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాధర్నాకు బీఆర్ ఎస్ మెదక్ జిల్లా ఆధ్య క్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బీఆర్ ఎస్ మెదక్ నియోజకవర్గం ఇన్ చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తదితర నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలోని పాపన్నపేట, మెదక్, హావేళిఘనపూర్ మండలాల రైతులు, నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం మండల రైతులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు.







- లంచాల ముసుగులో కార్యదర్శులపై వేధింపులు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని కలెక్టర్
- బదిలీ చేయకుంటే తాము పని చేయలేమంటూ ఫిర్యాదు

# మోనార్క్ ఎంపీడీవోపై చర్యలేవి?

## కలెక్టర్ మౌనం వెనుక అర్థం ఏమిటో ?

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్): మునిపల్లి మండల ఎంపీడీవో హరినందన్‌రావు అవినీతి భాగోతం ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. మండలంలో మోనార్క్‌గా వ్యవహరిస్తూ తాను చెప్పిందే వేదం అనే విధంగా కిందిస్థాయి ఉద్యోగులకు నరకయాతన చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇతని వేధింపులు, అవినీతిని తట్టుకోలేక మండలంలోని కార్యదర్శులంతా ఏకమై నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ప్రక్రియలో, గ్రామ పంచాయితీ తనిఖీల పేరుతో ఎంపీడీవో పెద్ద మొత్తంలో లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. డీజిల్, భోజనాల ఖర్చులకు వారిని కావాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, లంచం ఇవ్వని వారిపై తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నట్లు వాపోయారు.

### బినామీల పేరుతో డబ్బులు వసూలు

అవినీతికి బాగా అలవాటుపడిన సదరు ఎంపీడీవో తాను అడిగిన లంచం ఇవ్వకపోతే కార్యదర్శులను తీవ్ర మనోవేధనకు గురి చేస్తున్నట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయి. కార్యదర్శులు, ఇతరులు తాను అడిగిన డబ్బు ను బినామీల పేర్ల మీద చెల్లింపులు చేసుకోవడం గమనార్హం. కుటుంబ సభ్యుల పేర్లతో, కారు డ్రైవర్, అటెండర్ల ఖాతాలకు నగదును బదిలీ చేయించుకున్నట్లు ఆధారాలతో సహా కలెక్టర్‌కు సమర్పించారు. అయినప్పటికీ ఇప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

### ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తూ...

పంచాయితీ కార్యదర్శుల పట్ల అసభ్యకరమైన, అన్‌పార్లమెంటరీ పదజాలంతో దూషిస్తూ తోటి ఉద్యోగులని చూడకుండా కనీస గౌరవం లేకుండా ప్రవర్తిస్తూ, మానసిక క్షోభకు గురిచేయడం ఎంపీడీవోకు అలవాటుగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. కిందిస్థాయి ఉద్యోగులనే కాకుండా ఉన్నతాధికారులను సైతం చులకనగా మాట్లాడుతూ, వ్యవస్థను అవమానపరుస్తున్నారనే విమర్శలున్నాయి. అంతేగాకుండా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అత్యవసర విషయాలు లేనివాటికి కూడా సమావేశాలు నిర్వహిస్తూ వ్యక్తిగత, వృత్తిపరమైన సమతుల్యతను దెబ్బతీస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మహిళా కార్యదర్శులు కూడా దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### పంచాయతీ ఎన్నికల్లో సైతం చేతివాటం?

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలలో పెద్ద మొత్తం లో అవినీతి కి పాల్పడడమే కాకుండా, కిందిస్థాయి అధికారులకు చెల్లించాల్సిన ఖర్చులను సైతం తానే స్వాహా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓవైపు పంచాయతీ ఎన్నికల్లో జిరాక్స్, పేపరు ఖర్చులను, తక్కువ పడిన ఎన్నికల పేపర్ల జిరాక్స్ ప్రతులను కార్యదర్శులు సొంత డబ్బులను వినియోగించారు. పోలింగ్ కేంద్రాలలో సొంత డబ్బులతో మౌలిక వసతుల కల్పన, గ్రామ స్థాయి ఎన్నికల సిబ్బందికి, కనీస వసతలు కల్పన, టీ, భోజనాలు సహా అన్ని వసతులను కార్యదర్శులే సొంత ఖర్చుతో పూర్తి చేసినట్లు తెలిపారు. సరియైన లేబర్ను నియమించకుండా మాతో కూడా బ్యాలట్ పెట్టెలను, ఎన్నికల సామాగ్రి సంచులను, మెటీరియల్ పంపిణీ, సెంటర్లో స్టేజ్-2 అధికారి ద్వారా ఎన్నికల సిబ్బందికి కూడా ఇప్పించడం జరిగిందని వాపోయారు.




Prajavani Acknowledgement Receipt
Name :Munipally M Panchyat Secretaries
Address :Munipalle,Munipalle,Munipalle
Village :MUNPALLE
Mandal :MUNIPALLY
Grievance Subject :Requests
Your Grievance is Registered vide Registration no.SRDDC/E/2026/00038 On05-01-2026Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to District Collectorate Sangareddy

### చార్జి మెమో పేరుతో బెదిరింపులు...

ఎన్నికల విధులలో చార్జి మెమోలు ఇస్తే వాటి వల్ల ఉద్యోగులకు చాలా తీవ్రమైన పరిమాణాలు ఉంటాయని తెలిసి, ఎన్నికల పనులలో, ఇతర సిబ్బందితో, లేబర్లను నియమించుకొని పనిచేసుకొనే అవకాశం ఉన్నప్పటికీ, కార్యదర్శులను బాధ్యులను చేస్తూ ఉద్దేశ్య పూర్వకంగా ప్రమేయం లేనప్పటికీ వారికి షోకాజ్ నోటిసులు ఇవ్వడం జరిగింది. కార్యదర్శులు వివరణ ఇచ్చినప్పటికీ కావాలనే పై అధికారులకు నివేదికలను పంపుతూ ఇబ్బందులకు గురిచేయడం ఎంపీడీవోకు అలవాటుగా మారింది. మండలంలో కారదర్శులు పనిచేయలేమని, తమనైనా బదిలీ చేయాలని లేదా అవినీతి ఎంపీడీవోను బదిలీ చేయాలని కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు.


10. మండల పంచాయతి అధికారి గారి యొక్క విధులలో జోక్యం చేసుకొని, MPO గారి అధికారులను దుర్వినియోగించి, మమ్మల్ని తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారు.
పైన పేర్కొన్న కారణాల వల్ల మేము మునిపల్లి మండలంలో విధులు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. కావున, గతంలో కూడా ఎన్నో ఆరోపణలు ఉన్న వీరిపై కఠిన చర్యలు తీసుకొని మాకు వేధింపుల నుండి విముక్తి చేయగలరని మిమ్మల్ని వేడుకుంటున్నాము.
జతపరచినవి:


తేది: 05.01.2026
శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, సంగారెడ్డి జిల్లా గారికి నమస్కరించి విన్నవించునది,
విషయం: మునిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) శ్రీ డా. హరి నందన్


4. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, అత్యవసర విషయాలు లేనివాటికి కూడా సమావేశాలు నిర్వహిస్తూ, వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. మహిళా కార్యదర్శులు కూడా దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



# క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి



- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి
- కబడ్డీలో హోరాహోరీ పోరు
- నువ్వా నేనా అంటూ పోటీలు
- క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన సిజిఆర్ ట్రస్ట్
- క్రీడాకారులకు భోజన వసతి





**గుమ్మడిదల, జనవరి 11 (సిరి న్యూస్):** పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు రెండవ రోజు ఆదివారం హోరా హోరీ పోరుల మధ్య సాగినాయి. జిల్లాలో క్రీడలకు పెట్టింది పేరుగా ముందుగా వచ్చేది గుమ్మడిదల. దాదాపు సంవత్సరాల తర్వాత మండల కేంద్ర మైన గుమ్మడిదలలో క్రీడోత్సవాలకు సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం వాలీబాల్ కబడ్డీ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చింది. క్రీడోత్సవాలకు వచ్చిన క్రీడాకారులకు భోజన వసతి తో పాటు ఇలాంటి ఇబ్బందులు రాకుం డా ట్రస్ట్ తగు చర్యలు తీసుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుండి వాలీబాల్, కబడ్డీ టీలు వచ్చాయి. గ్రామంలో క్రీడోత్సవాలతో పండుగ వాతావరణం నెలకొన్నది. గ్రామ ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా క్రీడోత్స వాలను తిలకిస్తున్నారు. హెడ్ లైట్స్ మధ్య రాత్రి సమయంలో కూడా క్రీడలను నిర్వ హిస్తున్నారు.

### ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి : సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడలలో నైపుణ్యం పెంచుకొని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, యువ నాయకుడు పొన్నాల శ్రీనివాసరెడ్డి , చెన్నం శెట్టి సూర్యనారాయణ, కాళ్ళ కంటి రవీందర్ రెడ్డి , ఆకుల సత్య నారాయణ, బుచ్చ గారి చంద్రారెడ్డి, వెంకట్రాం రెడ్డి, వాసుదేవరెడ్డి, కర్ణాకర్ గౌడ్, రాములు గౌడ్ ,మల్లేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, కిచెన్న గారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.










# రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం

- రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదు
- మరిన్ని ప్రభుత్వ భూములు అమ్మాలని చూస్తున్న రేవంత్ సర్కార్
- తెలంగాణ ప్రజల నెత్తిన అప్పుల కుంపటి
- నూతన పార్టీ కార్యాలయంతో కొత్త ఉత్సాహం
- కాంగ్రెస్ దౌర్జన్య పాలన ఎండగడతాం
- వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణుల తీరు భేష్
- పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల బుక్
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ
- పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి



**కౌడిపల్లి జనవరి 10 ( సిరి న్యూస్ )** గడిచిన రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విస్మరించిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఆదివారం కౌడిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నూతన పార్టీ కార్యాలయాన్ని మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండా ఆవిష్కరించి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా సునీత రెడ్డిని పార్టీ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా గెలుపొందిన సర్పంచులను పాలకవర్గాలను శాలువలతో సునీత రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ.... కౌడిపల్లి మండల కేంద్రంలో గతంలో పార్టీ కార్యాలయం ఉండేదని ఇప్పుడు కొత్త పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పార్టీ కార్యాలయ ప్రారంభంతో పార్టీలో కొత్త ఉత్సాహం ఉంటుందని అన్నారు. పార్టీ కార్యకలాపాలను పార్టీ కార్యాలయంలో నిర్వహించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అలాగే పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల పుస్తకాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యకర్త నుంచి నాయకుల వరకు ఎలాంటి సమస్యలున్న ఆ పుస్తకంలో రాస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. కేసీఆర్ ఆయాయంలో బంగారు తెలంగాణగా చేస్తే నేడు రేవంత్ సర్కార్ ప్రభుత్వ భూములను అమ్మాలని చూస్తుందని హైదరాబాదులో 100 ఎకరాలకు ఏసరు పెడితే సుప్రీంకోర్టుతో మొట్టికాయలు తిన్నదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను, మహిళలను, నిరుద్యోగులను తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని దుయ్యబట్టారు. జాబ్ కాలండర్ వెంటనే విడుదల చేయాలని రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు 6 గ్యారంటీలను తుంగలో తొక్కిందని అన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని జోష్యం చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. కెసిఆర్ తోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడిందని గుర్తు చేశారు.. పార్టీ మారాలంటూ నాయకులపై ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులకు అండగా ఉంటానాని మా పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు . ఈ సందర్భంగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి, చిలుముల రాజీవ్ రెడ్డి, బాన్సువాడ మహిపాల్ రెడ్డి ,అల్మాయిపేట ఎల్లం, పోల నవీన్ కుమార్, అమర్ సింగ్ రాథోడ్, కాంతారావు, మంగళపర్తి సందీప్ కుమార్ శేఖర్, నాయికోటి లింగం, మాజీ ఎంపీపీ రాజు నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా సర్పంచులు, శివానందరెడ్డి, శివ లీల సతీష్, పట్లోల్ల శ్రీనివాస్, కుత్బుద్దిన్ , బాకీ సుమలత, గణేష్ నాయక్ , ఉప సర్పంచులు బెస్త అనిల్ కుమార్,అశోక్ గౌడ్, ప్రభు ,రామాంజనేయులు, తాటి ఆంజనేయులు,పోచయ్య నర్సింలు. నాయకులు , సంతోష్ గౌడ్ ,రవి సాగర్, గాదె మల్లేశం , నాయిని మహేష్ గౌడ్ , సంగప్ప,మర్రి శ్రీనివాస్, అల్మాయిపేట లక్ష్మణ్, పెరుమాండ్ల శివ గౌ రెడ్డి ,మాధవ రెడ్డి,,వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు












# పీడిత వర్గాల పోరాట యోధుడు ఓబన్న

- బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్, జనవరి,11(సిరిన్యూస్) :** పీడిత వర్గాల పోరాట యోధుడు వడ్డే వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ఆరాధ్య దైవం, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం, శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజం లోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటు పడాలని అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడు తుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగు నాట ఉయ్యాలవాడ నరసింహరెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌ రవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధి కారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవా లని అన్నారు.

ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించా లని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గౌడ్. జిల్లా సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు జిల్లా గౌరవ అధ్యక్షులు పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు, సంపంగి, వల్లెపు శ్రీను,బిక్షపతి, నర్సింలు, మధు, ఎల్లం, శ్రీశైలం, వెంకట్ , సంతోష్, అశోక్ రమేష్ పాపయ్య, వెంకట్ , మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతిని ధులు, వొడ్డె సంఘ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించొద్దు

- పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు
- సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి
- జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు

**మెదక్, జనవరి,11(సిరిన్యూస్) :** మెదక్ జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు. అసాంఘిక కార్య కలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి-పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవా లని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్-100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతా యని ఆయన హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్ష ణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.







# వైకుంఠపురం స్వామివారి రథోత్సవ దృశ్యమాలిక











# భక్తుల ఆరాధ్యదైవం శ్రీనల్ల పోచమ్మ తల్లి



- నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు
- ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని
- బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు
- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం

**కౌడిపల్లి జనవరి 10 ( సిరి న్యూస్)** :కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ఆర్థిక వ్యవస్థను మార్చడం కోసమే విబిజి రాంజీ పథకం

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత సోమశేఖర్ రావ్




**మెదక్ ప్రతినిధి, జనవరి 11 (సిరి న్యూస్)** : ప్రజల కోసం ఆర్థిక వ్యవస్థను మార్చడం కోసం, మహిళా సాధికారత కోసం వారి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం కోసం విబిజి రాంజీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణీత అన్నారు. మెదక్ జిల్లా కేంద్రం లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షత న ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో నాగరికతలో ఆర్థిక వ్యవస్థ మార్పులు జరుగుతాయో దానికి అనుగుణంగా సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ పథకాన్ని 100 రోజుల నుండి 125 రోజులకు మార్చడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తూ దేశాన్ని అభివృద్ధి బాటలో ముందుకు సాగిస్తున్నారని అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా దేశాలన్నీ ఆశ్చర్యపోయే విధంగా భారత దేశం వైపు చూస్తున్నాయన్నారు. బిజెపి చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రతిపక్ష నాయకులు దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ పేరు మార్పులు చేయడంలో కూడా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో 14న అయ్యప్ప స్వర్ణ ఆభరణాల ఊరేగింపు

- అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనె శంకర్ స్వామి, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్



**సదాశివపేట. జనవరి 11. (సిరి న్యూస్)** : సదాశివపేటలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 14న జరగబోయే అయ్యప్ప స్వర్ణ ఆభరణాలు ఊరేగింపు లో పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనే శంకర్ గురు స్వామి,ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ గురు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి స్వర్ణ ఆభరణాలు సంగమేశ్వర మందిరం నుండి ఊరేగింపు ప్రారంభమవుతుందని, శాస్త్రి రోడ్డు బస్టాండు గొల్ల కేరి ద్వారా దుర్గాభవాని మందిరం వరకు చేరుకొని అమ్మవారికి ఇచ్చిన అనంతరం చెన్న బసవేశ్వరం నుండి గాంధీ చౌక్ మీదుగా అయ్యప్ప స్వామి మందిరములకు చేరుకొని మందిరంలో పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలన్నారు. సమావేశంలో ఓదెలరవీందర్ ,అమరాదిరాచ్చన్న, అనిమిశెట్టి విషు,నర్సింహ గౌడ్, జయరాం గౌడ్,చీల శివ,ముప్పిడి సంతోష్,నరేష్ పంతులు,అమెరికా మాట అధ్యక్షులు కిరణ్ దుద్దాగి పాల్గొన్నారు.

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మెగా రక్తదాన శిబిరం



**గుమ్మడిదల జనవరి 11 (సిరి న్యూస్)** : వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ రక్తదానాన్ని మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నీలోఫర్ హాస్పిటల్ తల సేమియా వ్యాధి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీల కొరకు నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 37 మంది రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదారి అంజి రెడ్డి, సినీ కళాకారుని కరాటే కళ్యాణి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు సరెడ్డిగారి బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూడుచింతల నరేందర్ రెడ్డి హాజరయ్యారు.

# జిన్నారం మున్సిపల్ లో బీఆర్ఎస్ పాగా వేస్తాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్



**గుమ్మడిదల, జనవరి 11 (సిరి న్యూస్)** :జిన్నారం మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పాగా వేస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ అన్నారు. ఆదివారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో జిన్నారం మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. 6 గ్యారంటీలు 420 హామీల అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎలక్షన్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోజిరెడ్డి, నీలం నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చిట్కుల వెంకటేశం, శ్రీధర్ గౌడ్, మంద రమేష్ , ఏర్పుల లింగం, నీలం మోహన్, ఈది గాని మల్లేష్, తోట నరసింగ రావు, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బ్రహ్మేంద్రర్ గౌడ్, బిక్షపతి గౌడ్, అనిల్, కంది నర్సింగరావు, అనిల్ రెడ్డి, రాజ్ కుమార్, దుబ్బాక మహేష్, శ్రీనివాస్ యాదవ్, నిఖిల్ గౌడ్ రాము వడ్ల వీరేష్ వెంకటేష్ , శ్రీధర్ రెడ్డి, ఎల్లయ్య, నర్సింలు, భాస్కర్ , చిరంజీవి, శ్రీధర్, వికాస్, సాయి గౌడ్, అశోక్ చారి, బాలు, చారి, దప్పు నాని, పవన్ ప్రసాద్, నరసింహారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడికి ఫుల్ స్టాప్ !



**హత్నూర, జనవరి 11 (సిరి న్యూస్)**: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామంలో గల 7వ వార్డులో గత పదేళ్లుగా ఏర్పడిన నీటి ఎద్దడికి ఎట్టకేలకు ఫుల్ స్టాప్ పడింది.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొందిన జైపాల్,ఉప సర్పంచ్ మహేష్ లు బోరు వేసి వార్డు ప్రజలకు ఏర్పడిన మంచినీటి కొరతను తీర్చారు.గత పదేళ్లుగా మంచి నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రజలు తెలిపారు.మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంతో మంది అధికారులకు,ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ఎవరూ పట్టించుకోలేదని వారు వాపోయారు.సుధీర్ఘ కాలం పాటు మంచి నీళ్ళ కోసం పడరాని పాట్లు పడ్డామని సమస్యను గుర్తించి నీటి కొరతను తీర్చిన పాలక వర్గానికి అభినందనలు తెలియజేశారు.

# యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకం

- జాతీయ యువజన దినోత్సవం
- నేడు స్వామి వివేకానంద జయంతి




**సిరి న్యూస్ /గుమ్మడిదల :** సమస్త శక్తి మీలోనే ఉంది... అసమర్థులని భావించ కండి.. మీరు ఏమైనా చేయగలరు.. అన్నిటినీ సాధించగలరు.. ఈ దేశానికి మీరు భవిష్యత్తు.. రండి లేచి రండి నిలబ డండి... అంటూ స్ఫూర్తివంతమైన ప్రసంగా లతో యువతను ఆయన నేలకొల్పారు. భార తదేశం అందించిన గొప్ప వ్యక్తుల్లో ఆయన ముందు వరుసలో ఉంటారు. యువతను ఉత్తేజపరిచిన వారిలోనూ ఆయన అగ్రగ న్యుడు. ఆ మహా మనిషి స్వామి వివేకానం దుడు. ఆయన జన్మదినం సందర్భంగా జనవరి 12న జాతీయ యువజన దినోత్స వంగా ప్రభుత్వం ప్రకటించింది. పట్టుదల ఆత్మవిశ్వాసం సంకల్పం అనేవి మానవ జీవితంలో వెలుగులు నింపుతాయని స్వామి వివేకానంద బోధించాడు. రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడు వివేకానందుడు. తన గురువు పేరిట రామకృష్ణ మిషన్ ను స్థాపించాడు. స్వామి వివేకానంద కలకత్తాలో 1863 జనవరి 12వ తేదీన భువనేశ్వరి దేవి విశ్వనాథ దత్త దంపతులకు జన్మించాడు. ఆయన అసలు పేరు నరేంద్రనాథ్ అందరూ ఆయనను నరేన్ అని పిలుచేవారు. చిన్ననాటి నుండి ధైర్యం పేదలపై సానుభూతి సాధువుల ఆకర్షణ వంటి లక్షణాలు ఆయనకు అలబ డ్డాయి. 1893 సెప్టెంబర్ 11 అమెరికాలోని చికాగో మహానగరంలో నిర్వహించిన సర్వమత సమ్మేళనంలో భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాడు. ఆయన 39 సంవత్సరాల యవ్వనంలో ఉండగానే మరణించాడు. చిన్న వయసు లోనే వందేళ్ళకు సరిపడా పనులను చేయ గలిగాడు. భారత దేశ విశిష్టతను హిందూ సంస్కృతి గొప్పదనాన్ని వివరించాడు. భారతీయ సంస్కృతి వారసత్వాలను కాపా డుకుంటూనే నవ్యమైన సమాజం కోసం కృషి చేయాలని యువత పిలుపునిచ్చారు. స్వార్థాన్ని వీడి దేశ సమాజం కోసం నడుం బిగించాలని యువత సైనికుల తన వెంట నడవాలని సూచించారు.

**నేడు గుమ్మడిదలలో వివేకానంద జయంతి**

మండల కేంద్రం, పురపాలక సంఘం కేంద్రం అయిన గుమ్మడిదలలోని ప్రాథమిక పాఠశాల ముందు వివేకానం దుని విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహ కులు సిద్ధమైనారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నూతన వివేకనందుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ వివేకానంద జయంతి కార్యక్ర మానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి కోరారు.

# చెరుకు రైతుల ఆందోళన

- ఫిల్డ్ మెన్ కృష్ణారెడ్డి నిర్లక్ష్యం
- 15 రోజుల నుంచి చెరుకు రైతుల నిరీక్షణ
- చిన్నా పిల్లలతో అవస్థలు పడు తున్నామని కూలి రైతు ఆవేదన



**నారాయణఖేడ్ జనవరి 11 (సిరి న్యూస్) :** సిర్గాపూర్ మండలం చీమాల్ పాడ్ గ్రామ చెరుకు రైతులు ఆందోళన చేశారు. సరైన సమయంలో చెరుకు పంట పండించిన గిట్టుబాటు ధర అందక, అలాగే చెరుకు కొట్టి 15 రోజులైనా అధికారులు తీసుకువెళ్లకపోవడంతో పంట చేనులోనే ఎండిపోవడంతో ఎన్నో అవస్తలు పడుతు న్నామని రైతులు కన్నీటి ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం చెరుకు కొట్టడా నికి దూర ప్రాంతం నుంచి చిన్నపిల్లలతో వచ్చిన సరైన సమయంలో చెరుకుపోకపో వడం కూలి పడడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలి రైతులు మాట్లాడుతూ... పొట్టకూటి కోసం కడుపు చేత పట్టుకొని చిన్న పిల్లతో దూర ప్రాంతం నుంచి ఇక్కడికి చెరుకు కొట్టడానికి వచ్చామని ఇక్కడ చూస్తే కొట్టిన చెరుకును అధికారులు 15 రోజులైనా తీసుకు వెళ్లడం లేదని చెరుకు ప్రతిరోజు వెళితేనే మాకు కూడా ఇక్కడికి వచ్చినందుకు కూలి పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నా పిల్లల్ని చంకలలో వేసుకొని చలి అని చూడకుండా లెక్కచేయకుండా కష్టం చేస్తు న్నందుకు రెక్క ఆడితే గాని డొక్కనిండానీ పరిస్థితి ఉంది కాబట్టి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యులు స్పందించి వెంటనే చెరుకును తీసుకెళ్లాలని కోరుతున్నామని రైతులు తెలిపారు. రైతులు మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపు అప్పుడు 200 ఎకరాలు పండించే వాళ్ళమని ఇప్పుడు అది 70 ఎకరాలు చేరిందని 40 మంది రైతుల మనో ఆవేదనగా మిగిలిందని అన్నారు. ఒకప్పుడు అధికారులు పంట వేసే ముందు మీకు అన్ని సౌకర్యాలు కల్పించి గిట్టుబాటు ధర కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారని. ఇప్పుడు తీరా పంట చేతికి వచ్చేసరికి అధి కారులు చేతులెత్తేస్తున్నారని విఈఓ శ్రీనివాస్ , ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి కమిషన్ల కోసం కకృతి పడి రైతులను ఆగమాగం చేస్తున్నారని ఆవేదనన్ని వ్యక్తం చేశారు. వీరిద్దరూ కలిసి కమిషన్లు వివరిస్తే వాళ్లకు చెరుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రైతులు చెరుకు కొట్టిన 24 గంటల్లో లేదా 48 గంటల్లో తీసుకెళ్లాల్సింది ఉండగా అది ఏది పట్టించుకోకుండా. చెరుకు కటింగ్ చేసిన వారం రోజులైనా అధికారులు లారీ ఏర్పాటు చేయకపోవడం అలాగే మీ చెరుకు ఇక్కడే ఎండిపోవడంతో తాము నష్టపోతు న్నామని సరైన గిట్టుబాటు ధర కూడా రావ డంలేదని ఆవేదాన్ని వ్యక్తం చేశారు. 24 గంటల్లో తీసుకెళ్తే 3780 వస్తుందని అదే లేట్ తీసుకో పోవడం వల్ల 2000 వరకు తగ్గుతుందని ఈ నష్టాన్ని రైతులే భరించవ లసీ వస్తుందని తెలిపారు. ఇకనైనా అధికా రులు స్పందించి చెరుకు రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. సర్పంచ్ శకుంతల విట్టల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సలోమాన్, శివరాం గోండ, నర సింహారెడ్డి,బసిరెడ్డి, జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, మల్ రెడ్డి, సంజీవరెడ్డి, అంజిరెడ్డి, ఉప్పరి భీమన్న, బేగగరి మారుతి, ఇరిశెట్టి, నాగిశెట్టి, చంద్రప్ప, తదిత రైతులు పంట పొలంలో నిరసన తెలిపారు.



# ఆటల్లోనూ చదువుల్లోనూ రాణించాలి

- పేట సిఐ వెంకటేష్



**సదాశివపేట. జనవరి 11. (సిరి న్యూస్)** కుంగ్ ఫు, ఖేలో ఇండియా, స్కూల్ గేమ్స్‌లలో గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసిన పట్టణ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేష్. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రాండ్ మాస్టర్ సాజిద్, ముజీబ్ మాస్టర్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గతంలో నిజామాబాద్, కరీంనగర్‌లో జరిగిన వూషూ కరాటే పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బెల్టులు , సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం సాధన చేయాలని, యువత మాదకద్రవ్యా లకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. భవి ష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించేందుకు తమ సహకారం అందిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫే, అనిల్ డీవైఎఫ్ఐ, అశ్వక్ పటేల్, మహమూద్, షఫీ మాస్టర్, హాజీ, నాగుల విజయ్ కుమార్, నసీర్, గని, వసీం అక్రమ్, రామకృష్ణారెడ్డి, మన్సూర్ అహ్మద్, లావణ్య, కోటి, ఆరిఫ్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో 14వ వార్డ్ లో ముగ్గుల పోటీలు



**ఆందోల్ జనవరి 11 (సిరిన్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో పరిధిలోని జోగిపేట లో 14వ వార్డు లోని లో మహిళలకు ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహిం చారు. ఈ పోటీలలో విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ విశిష్టత పర్యావరణ పరిరక్షణపై చుక్కల ముగ్గులకు వివిధ రంగులఅద్ది సందేశాత్మకంగా, కళాత్మ కంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అనేలా ఇండ్ల ముందు ముగ్గులతో కాలనీ కలకాడలాడింది. మొదటి బహుమతి, చిట్యాల మానస, అరుణ, డి, అర్చనా,రెండవ బహుమతి సరిత, జె అన్నమ్మ, జె లక్ష్మీ, కొండగొని స్వాతి ,మూడవ బహుమతి స్రవంతి, సౌందర్య, స్వాతి లకు గెలుపొందిన వారికి పల్లె నాగజ్యోతి వెంకట రమణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, చాపల వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ యువ నాయకులు విజయ్ కుమార్,రొయ్యల సత్యం, రొయ్యల శేఖర్, దుర్గేష్, రాజు, కరుణాకర్ , సాయి,తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం కేసీఆర్ కాలనీలో ముగ్గుల పోటీలు



**గుమ్మడిదల, జనవరి 11 (సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం వార్డు లోని కెసిఆర్ కాలనీలో కమిటీ ఆధ్వర్యంలో మహిళ లకు ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ విశిష్టత పర్యావరణ పరిరక్షణపై చుక్కల ముగ్గులకు వివిధ రంగులఅద్ది సందేశాత్మకంగా, కళాత్మకంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అనేలా ఇండ్ల ముందు ముగ్గులతో కాలనీ కలకాడలాడింది. మొదటి బహుమతి అక్షయ, సరళ, రెండవ బహుమతి సోనాలి,మూడవ బహుమతి మంజుల, ప్రీతిలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, సుకువర్ధన్ రెడ్డి, నగేష్, రాఘవ రెడ్డి, బాను చందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు

# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలి



- 10 వేల మందితో బల్దియాను ముట్టడిస్తాం
- అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే
- గూగుల్ మ్యాప్ తో ఏర్పాటు చేసిన డివిజన్ల ప్రక్రియలో శాస్త్రీయత లోపించింది
- సంక్రాంతి తర్వాత కార్యాచరణ ప్రకటిస్తాం, శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్, జనవరి 11, (సిరిన్యూస్)** : అమీన్ పూర్ గ్రేటర్ పరిధి కిష్టారెడ్డిపేట కేంద్రంగ నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బల్దియా డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని.. ఒక లక్ష 20 వేల ఓటర్లు కలిగిన అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఇందుకు ఉదాహరణ అని.. ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయలను బలపరుస్తూ వెంటనే మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో నూతన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. ఈ క్రమంలో పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయడంతో పాటు ఆరు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సర్వేలు నిర్వహించకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగ డివిజన్లను ఏర్పాటు చేయడం అన్యాయమని అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో 1,20,000 ఓటర్లతో పాటు మూడు లక్షల జనాభా ఉండగా కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి జరగాలంటే 25 వేల నుండి 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి, బల్దియా కమిషనర్ కు వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంతో వేలాది మందితో కలిసి హైదరాబాద్ లోని బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలించకపోతే సంక్రాంతి తర్వాత మరో మారు సమావేశమై కార్యాచరణ ప్రకటిద్దామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, వివిధ పార్టీల ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృందం సభ్యులు,మహిళలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగ్గులకు సంస్కృతి, సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత





**పటాన్ చెరు, జనవరి 10 (సిరి న్యూస్)** : ముగ్గుల కు హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం పురస్కరించు కొని మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల ఆయన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, షకీల్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**భానూరు రేణుక ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే**

పటాన్ చెరు మండలం భానురు గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర, కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ శాంతయ్య, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం



**గుమ్మడిదల జనవరి 11( సిరి న్యూస్):** క్రీడలలో గెలుపు ఓటములు సహజమని కానుకుంట గ్రామ సర్పంచ్ పెంటారెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలోని గరుడ క్రికెట్ స్టేడియం లో క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం నిర్వహించారు. 8 టీములు హోరాహోరిగా పోటీపడినారు. లగాన్ టీమ్ మొదటి బహుమతి సాధించగా వారియర్ టీం రెండో బహుమతి సాధించింది. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు బహుమతులు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గెలిచినవారు సంతోషపడటం పాటు ఓడిన వారు బాధ కూడదని ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించడం మూలాన ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు గ్రామం నుండి పోటీ ఇవ్వాలన్నారు. ఈ టోర్నమెంట్ లో ఉప సర్పంచ్ మహమ్మద్ పాషా, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కుమ్మరి పెంటేష, తుడుం ప్రభాకర్, ఎల్ల బోయిన నాగరాజు, ఎల్లబోయిన ప్రేమ్, కుంటి ఐలయ్య, పోతరాజు నవీన్, ఎర్రోళ్ల శంకర్, తుడుం ప్రేమ్, పూర్ర సురేష్, పూడూరు యాదగిరి, మహమ్మద్ అంజాద్ ఖాన్, గడ్డం యాదగిరి, కుమ్మరి వెంకటేష్, అవినాష్ రెడ్డి, జంగాల భూపతి రెడ్డి, ఎర్రోళ్ల వెంకటేష్, చౌడవరం శంకు, చౌదరి లక్ష్మణ్ రెడ్డి, మంగలి నవీన్, దుగురి సురేష్, తలారి గణేష్ పాల్గొన్నారు.

## వీరబద్రియ కుల సంఘ ప్రజలు కాంగ్రెస్‌లో చేరిక

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆధ్వర్యంలో చేరికలు
- వీరబద్రియ కుల సంఘం 100 మంది చేరిక
- చేరికలో కుల పెద్దలు, మహిళలు, యువకులు



**సదాశివపేట. జనవరి 11 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలో వీరబద్రియ సంఘం ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆధ్వర్యంలో టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోవడం జరిగింది.అనంతరం టీజీఐఎస్‌వి చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు అనేక విధంగా ఇబ్బందులు పడుతూ,ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరికి స్థలాలు లేని వారికి స్థలాలుఇస్తామని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అయినటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అలాగే కుల సంఘం పెద్దలు అడిగినటువంటి స్మశాన వాటిక గాని, ప్రస్తుతం ఉన్న కుల సంఘం భవనానికి నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటామని తెలియజేశారు. వీరభద్రియ కుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కుమార్,కోశాధికారి సిహెచ్ నర్సింగ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రవి, సిహెచ్ శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు సిహెచ్ మొగులయ్య, సిహెచ్ అంత్తయ్య, సిహెచ్ యాదయ్య, ఉపాధ్యక్షులు ఎం సాయిలు, సిహెచ్ శ్రీనివాస్,సహాయక కార్యదర్శి కాటి సంజీవులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం రమేష్, సిహెచ్ శ్రీకాంత్, యూత్ ప్రెసిడెంట్ సిహెచ్ ప్రవీన్, సంఘంలోని మహిళలు, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, వీరభద్రియ కుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి,కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ భూమి కాపాడేదెవరు



**నార్సింగి, జనవరి 11 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని భీం రావు పల్లి లోని సర్వే నం 108 గల 1.16 ఎకరాల అటవీ భూమి నుంచి 28 గుంటల భూమి పై కోర్టు లో కేసు నడుస్తున్నా, గత సంవత్సరం అక్టోబర్ నెలలో ప్రైవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ జరిగింది. ఇందులో అధికారుల లోపమా లేక మరేదైనా ఉందా అన్న ప్రశ్నలు అప్పట్లో వచ్చాయి. ఇక అసలు విషయానికి వస్తే సర్వే నం 108 లోని 1.16 ఎకరాల అటవీ శాఖ భూమి నుంచి 14 గుంటల చొప్పున నలుగురు వ్యక్తులు తమ పేరున రిజిస్ట్రేషన్ కోసం నార్సింగి రెవెన్యూ కార్యాలయంలో 2023 లో దరఖాస్తులు చేసుకున్నారు. అప్పటి తహసీల్దార్ భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్న క్రమంలో విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు అభ్యంతరం తెలుపుతూ రిజిస్ట్రేషన్ నిలుపు చేయాలని అన్నారు. అప్పటికే ఇద్దరి పేరున రిజిస్ట్రేషన్ చేయగా మిగిలిన ఇద్దరి రిజిస్ట్రేషన్ ను నిలిపివేశారు. రిజిస్ట్రేషన్ అయిపోయిన భూములను తిరిగి పొందడానికి అటవీ అధికారులు కోర్టును ఆశ్రయించగా అప్పటి నుంచి సదరు భూమి పై కేసు నడుస్తుంది. ఇక గత సంవత్సరం అప్పటి తహసీల్దార్ పదవీ విరమణ పొందగా, నూతన తహసీల్దార్ వద్దకు కేసులో ఉన్న భూములను బదలాయింపు కోసం దరఖాస్తులు రాగా వాటి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. రిజిస్ట్రేషన్ చేయడం పై తహసీల్దార్ వివరణ ప్రకారం ఇనాం భూములను పట్టా భూములుగా మార్చిన లింక్ దస్తావేజులు సమర్పించారని, పట్టా పుస్తకం పరిశీలించి రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. కేసులో ఉన్న తమ భూముల రిజిస్ట్రేషన్ జరిగినదని తెలుసుకున్న అటవీ అధికారులు అప్పటి నుంచి అభ్యంతరం తెలుపుతూ (అభ్యంతరం తెలుపాల్సిన గడువు లోపు) రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని పలుమార్లు తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలలో దరఖాస్తులు ఇచ్చారు. అయినా రిజిస్ట్రేషన్ రద్దు చేయకుండా రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తూ వస్తున్నారు. దాదాపు మూడు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (రామాయంపేట) విద్యాసాగర్ ను స్థానిక విలేఖరులు వివరణ కోరగా రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తు చేసుకున్నామని అన్నారు. గత 2023 సం లోనే ఆ భూమికి సంబంధించిన గెజిట్, తదితర పత్రాలు సమర్పించామని, అదే సంవత్సరం లో రెవెన్యూ అధికారులు, తాము జాయింట్ సర్వే చేసిన పత్రాలను సైతం సమర్పించామని తెలిపారు. కోర్టులో కేసు నడుస్తుందని ఈ నెలలో కోర్టులో ఆ కేసు విషయమై పేషీ ఉందని తెలిపారు. ఇప్పుడు తహసీల్దార్ ఫోరం నం 56 లో సదరు భూమి రెవెన్యూ రికార్డులలో రెవెన్యూ భూమిగా నమోదు ఉండడం వల్ల రిజిస్ట్రేషన్ చేశామని అంటున్నారని అన్నారు. మేము గతంలోనే అన్ని రికార్డులను ఇచ్చామని, అయినా రిజిస్ట్రేషన్ చేశారని, రద్దు విషయమై ఎన్ని సార్లు సంప్రదించినా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదు. రిజిస్ట్రేషన్ రద్దు చేయాలంటే మళ్ళీ జాయింట్ సర్వే చేద్దామని అంటూ తాత్సారం చేస్తున్నారని అన్నారు. గతంలో సర్వే చేసిన పత్రాలను ఇచ్చినా మళ్ళీ సర్వే అంటూ తహసీల్దార్ కాలయాపన చేయడం పట్ల అటవీ శాఖ పై అధికారుల కు తెలుపుతామని, వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ అన్నారు.

## చాపల మార్కెట్‌తో ప్రజలకు తలనొప్పులు

- తరచు వాహన ప్రమాదాలు



**కొల్చారం డిసెంబర్ 11 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి చౌరస్తా వద్ద జిల్లాలోని అతిపెద్ద చాపల మార్కెట్ కొనసాగుతుంది ఈ రహదారి ఎన్ హెచ్ 765d మెదక్ నుండి హైదరాబాద్ వరకు ఉంటుంది దీంతోపాటు మెదక్ నుండి సంగారెడ్డి పటాన్చెరువు వరకు వాహన రాకపోకలు పెద్ద ఎత్తున కొనసాగుతూ ఉంటాయి పోచం శెట్టిపల్లి చౌరస్తా రోడ్డుకు అతి సమీపంలో పెద్ద ఎత్తున చాపల మార్కెట్ కొనసాగుతుంది ఈ ప్రాంతంలో మంజీరా నది ఉండటం సింగూరు నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున మీరు ప్రవహిస్తుంది దీంతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన చేపలు పట్టేవారు పెద్ద ఎత్తున చేరుకొని విక్రయిస్తుంటారు రోడ్డుకు అతి సమీపంలో ఉండటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి చాపల మార్కెట్లను ఇక్కడి నుండి దూరంగా పెట్టాలని పలువురు కోరుకుంటున్నారు

## గూడూరు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన ముస్లిం వ్యాపారవేతలు



**శివంపేట్ జనవరి 11 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని గూడూరుకు సంబంధించిన ముస్లిం వ్యాపారవేత్తలు ఖాదర్ చాంద్ పాషా, అఫ్జల్ జిలానిస్ సాబ్, అస్రప్ మక్సుద్, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జిన్నారం స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కొత్తపేట యాదా గౌడ్, మురళి, కాజా మియా, ఇబ్రహీం, బేగరి సాయిలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండుతున్న చికెన్ ధరలు

- చికెన్ ప్రియులకు చుక్కలు చూపిస్తూ అందనంత ఎత్తుకు ధరలు






**నార్సింగి, జనవరి 11 (సిరి న్యూస్) :** పండుగ వచ్చినా, ఆదివారం వచ్చినా, చుట్టాలు ఇంటికి వచ్చినా పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఆధారపడేది చికెన్ మీదనే. ఆదివారం వచ్చింది అంటే చాలు అధిక శాతం ఇండ్లలో చికెన్ కూర ఉండవలసిందే. అయితే, ఈ నూతన సంవత్సరం చికెన్ తన ధరను భారీగా పెంచుకుని చికెన్ ప్రియులకు షాక్ ఇచ్చింది. గత కొన్ని రోజులుగా 200 నుంచి 250 మధ్య ఉన్న కేజీ చికెన్ ధర ఒక్క సారిగా చుక్కల నంటింది. ప్రస్తుతం మార్కెట్ లో కేజీ చికెన్ ధర ట్రిపుల్ సెంచరీ కి చేరి రూ.300 ఆపై వరకు పలుకుతోంది. ఒక్క కోడి మాంసమే కాదు, కోడి గుడ్లు ధర కూడా వినియోగదారులకు షాక్ ఇస్తుంది. ప్రస్తుతం మార్కెట్ లో ఒక్క గుడ్డు ధర రూ.8 గా పలుకుతోంది. పెరిగిన కోడి మాంసం, గుడ్ల ధరలు చూసి రేట్లు ఇంతలా పెరిగితే తినేది ఎలా అని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పుడు బహిరంగ మార్కెట్ లో కేజీ బ్రాయిలర్ కోడి మాంసం ధర రూ.300గా ఉండగా, లైవ్ కోడి మాంసం కేజీ ధర రూ. 170గా పలుకుతోంది. అయితే, గతంలో బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్ల ధరలు భారీగా తగ్గిపోగా, ప్రభుత్వ సహకారం తో కోళ్ల ఫారాల యాజమాన్యాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కొనుగోళ్లను పెంచారు. దీంతో చికెన్ ధర రూ.285 చేరింది. ఆ తర్వాత ఇది మళ్లీ తగ్గి డిసెంబర్ లో కేజీ చికెన్ ధర రూ.240-250 మధ్య కొనసాగింది. కానీ, డిసెంబర్ చివరి వారం నుంచి ఈ ఏడాది మొదటి వారం మధ్య చికెన్ ధర అమాంతం పెరిగింది. దీంతో ప్రస్తుతం మర్కెట్ లో కేజీ చికెన్ రూ. 300కు చేరింది. అయితే చికెన్ ధర భారీగా పెరగడానికి రానున్న సంక్రాంతి పండుగ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల పంచాయతీ ఎన్నికలు కూడా దీనికి కారణం అంటున్నారు వ్యాపారులు. పల్లెల్లో దావత్ ల జోరు కొనసాగింది, దీంతో చికెన్ ను భారీ మొత్తంలో వినియోగించారు. మరో వైపు జిల్లాలోని పలు గ్రామాల్లో పోటీ లో నిలిచిన అభ్యర్థులు ఇంటింటికి చికెను ఉచితంగా అందజేశారు. దీంతో చికెన్ వినియోగం భారీగా పెరిగి, పౌల్ట్రీ ఫామ్ లో కోళ్ల నిలువలు తగ్గిపోయాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొద్ది రోజుల్లోనే చికెన్ రూ. 400 దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చికెన్ షాప్ యజమానులు పేర్కొంటున్నారు. మటన్ ఎలాగూ రూ 800 వరకు ఉంది, చికెన్ కూడా సామాన్యులకు (పేద, మధ్య తరగతి వారికి) అందనంత ఎత్తుకు (ధర) ఎదిగితే మాంసాహారుల గతి ఏంటి? మాంసాహారుల సంగతి ఇలా ఉంటే, ఒక పక్క కూరగాయల ధరలు కూడా పెరగడం తో సామాన్య ప్రజలు ఏం తిని బ్రతకాలని వాపోతున్నారు. ధరల పెరుగుదల కు కారణాలు ఏమున్నా భారం మాత్రం రెక్కాడితే గాని డొక్కాడని పేద మధ్య తరగతి వారి పైనే ఎక్కువగా కనబడుతుంది. మాంసం తో కాకున్నా కనీసం కూరగాయలతో, పప్పుల తో నైనా కడుపు నిండా తిందామంటే కూడా సాధ్యం కాని విధంగా అన్నింటి ధరలు పెరగడం పట్ల ప్రభుత్వం ఇకనైనా స్పందించాలని, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పార్టీ బలోపేతంమే లక్ష్యం





**నర్సాపూర్ జనవరి 10 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో ఆదివారం మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతం, మున్సిపాలిటీ ఎన్నికల వ్యూహం, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.. పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యత మున్సిపాలిటీ ,వార్డు స్థాయి నాయకత్వ బలోపేతం,కార్యకర్తల ఐక్యత వ్యవస్థీకరణ,యువతను పార్టీలో చేర్చుకునే వ్యూహాలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను అధిష్టానం గుర్తించి జిల్లాలోని 4 మున్సిపాలిటీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో, భారీ మెజారిటీతో విజయాలు సాధించాలి అని పిలుపునిచ్చారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.